VICTORY

విక్టరీ

# శ్రీ లింగ మహాపురాణము

## శ్రీ వేదవ్యాస మహర్షి కృతము





# శ్రీ లింగ మహా పురాణం

వెల : రూ. 600/-

# విషయానుక్రమణిక


- శ్రీ లింగ మహాపురాణం విశేషాలు xi - xxviii
- శ్రీ లింగ మహాపురాణం 1 - 687
- పూర్వ భాగం 1 - 512
- ఉత్తర భాగం 513 - 687

అధ్యాయము పేజీ

## పూర్వ భాగం

1. లింగోద్భవ ప్రతిజ్ఞా వర్ణనం ........ 1
2. అనుక్రమణికా కథనం ........ 4
3. ప్రాకృత ప్రారంభిక సృష్టి వివరణము ........ 8
4. సృష్టి ప్రారంభ వర్ణనము ........ 11
5. ప్రజాసృష్టి వర్ణనము ........ 15
6. వహ్ని, పితృ, రుద్రసృష్టి వర్ణనము ........ 18
7. మను, వ్యాస, యోగేశ్వరుడు ఆయన శిష్యుల వృత్తాంతము ........ 21
8. అష్టాంగయోగ నిరూపణము ........ 25
9. యోగంలో విఘ్నములు వివరణము అష్టసిద్ధుల వివరణము ........ 34
10. భక్తిభావ కథనము ........ 39
11. సద్యోజాత మాహాత్మ్యము ........ 43
12. వామదేవ మాహాత్మ్యము ........ 44
13. తత్పురుష మాహాత్మ్యము ........ 45
14. అఘోర ఉత్పత్తి కథనము ........ 47
15. అఘోరేశ మాహాత్మ్యము ........ 48
16. ఈశాన మాహాత్మ్యము ........ 50

17. లింగోత్పత్తి కథనము ........ 53
18. విష్ణుస్తవము ........ 59
19. విష్ణు ప్రబోధము ........ 62
20. బ్రహ్మ ప్రబోధము ........ 63
21. బ్రహ్మ విష్ణువులు చేసిన శివస్తుతి ........ 69
22. రుద్రోత్పత్తి వర్ణనము ........ 75
23. వివిధ కల్పముల వర్ణనము ........ 77
24. శివుని అవతరణము ........ 81
25. స్నాన విధి ........ 90
26. పంచయజ్ఞ విధానము ........ 92
27. లింగ పూజావిధి ........ 95
28. శివార్చన– తత్త్వసంఖ్యాది వర్ణనము ........ 99
29. మృత్యువుపై విజయము ........ 102
30. శ్వేతముని వృత్తాంతము ........ 108
31. శివుని స్తుతి ........ 110
32. శివ స్తుతి ........ 114
33. ఋషి వాక్యము ........ 117
34. యోగి ప్రశంస ........ 119
35. క్షుపుడను పేరు గల రాజు
పరాజయ వివరణము ........ 121
36. క్షుపదధీచుల వివాదము ........ 123
37. బ్రహ్మకు వరప్రదానము చేయుట ........ 128
38. వైష్ణవ కథనము ........ 131
39. చతుర్యుగ విశిష్ట ధర్మములు ........ 132
40. చతుర్యుగ పరిమాణము ........ 137
41. ఇంద్ర వాక్యము ........ 145
42. నందికేశ్వర ఉత్పత్తి ........ 149
43. నందికేశ్వర అభిషేక వివరణము ........ 152
44. నందికేశ్వర అభిషేకవృత్తాంతము ........ 155
45. పాతాళ లోక వర్ణనము ........ 158

46. ద్వీప, ద్వీపేశ్వర వర్ణనము ........ 160
47. భరతవర్ష వర్ణనము ........ 163
48. మేరు పర్వత వర్ణనము ........ 165
49. ఇలావర్తము ........ 168
50. దేవతల నివాస వృత్తాంతము ........ 172
51. శివుని ఆవాసము ........ 174
52. భువనకోశ స్వభావవర్ణనము ........ 176
53. భువనకోశ విన్యాస వర్ణనము ........ 180
54. జ్యోతిశ్చక్రములో సూర్యాది గ్రహగత్యాది వర్ణనము ........ 184
55. సూర్యరథ నిర్ణయము ........ 190
56. సోమ (చంద్రుని) వర్ణనము ........ 195
57. జ్యోతిశ్చక్రములో గ్రహగతి వివరణము ........ 196
58. సూర్యాదుల అభిషేక కథనము ........ 199
59. సూర్యరశ్మి స్వరూప కథనము ........ 200
60. సూర్యమండలము ........ 204
61. గ్రహసంఖ్యా వర్ణనము ........ 206
62. ధ్రువ సంస్థాన వర్ణనము ........ 210
63. దేవాదుల సృష్టి కథనము ........ 213
64. వాసిష్ఠ కథనము ........ 219
65. రుద్ర సహస్రనామము ........ 227
66. యయాతి వృత్తాంతము ........ 253
67. సోమవంశమున యయాతి చరిత్ర ........ 258
68. వంశ వృత్తాంతము ........ 261
69. సోమవంశ వర్ణనము ........ 264
70. సృష్టి విస్తరణ వృత్తాంతము ........ 270
71. త్రిపురదహ్య వర్ణనము–నందికేశ్వరులు ........ 294
72. త్రిపుర దహనము – బ్రహ్మస్తవము ........ 307
73. బ్రహ్మోక్త లింగార్చన విధి ........ 321
74. శివలింగములలో వివిధ భేదాలు – స్థాపనాది వర్ణనము ........ 323

75. శివుని అద్వైత భావన కథనము ........ 325
76. శివ విగ్రహ ప్రతిష్ఠాపన ఫలము ........ 328
77. ఉపలేపనాది కథనము ........ 333
78. భక్తి మహిమా వర్ణనము ........ 341
79. శివార్చన విధి ........ 343
80. పాశుపత వ్రతమాహాత్మ్యము ........ 346
81. పశుపాశ విమోచన, లింగపూజాది కథనము ........ 350
82. వ్యాపోహనస్తవ నిరూపణము ........ 354
83. శివ వ్రత కథనము ........ 361
84. ఉమామహేశ్వర వ్రత కథనము ........ 366
85. పంచాక్షర మంత్ర మాహాత్మ్యము ........ 371
86. సంసార విష కథనము ........ 387
87. మునిమోహ శమనము ........ 398
88. అణిమాది అష్టసిద్ధి, త్రిగుణ సంసార పూర్వ అగ్నిహోమాది వర్ణనము ........ 399
89. సదాచార కథనము ........ 406
90. యతి ప్రాయశ్చిత్తము ........ 416
91. అరిష్ట కథనము ........ 418
92. వారణాసి, శ్రీశైల మాహాత్మ్యము ........ 423
93. అసుర అంధక వృత్తాంతము ........ 435
94. వరాహ ప్రాదుర్భావము ........ 437
95. నృసింహ దమనము ........ 439
96. శరభ ప్రాదుర్భావము ........ 444
97. జలంధర వధ ........ 453
98. సహస్రనామ పూజచే విష్ణువుకు చక్రము లభ్యమగుట ........ 457
99. దేవీ ఉత్పత్తి ........ 480
100. శివునిచే దక్షాధ్వర యజ్ఞ విధ్వంసము ........ 482
101. మదన దాహము ........ 485
102. ఉమా స్వయంవరము ........ 489
103. పార్వతీ వివాహ వర్ణనము ........ 493

104. దైవ స్తుతి ........ 498
105. వినాయక జననము ........ 501
106. శివతాండవ కథనము ........ 503
107. ఉపమన్యు చరిత్రము ........ 506
108. పాశుపత వ్రత మాహాత్మ్యము ........ 511

## ఉత్తర భాగం

1. కౌశిక వృత్త కథనము ........ 513
2. విష్ణు మాహాత్మ్యము ........ 519
3. వైష్ణవ గీత కథనము ........ 519
4. విష్ణు భక్త కథనము ........ 527
5. శ్రీమతి కథా వృత్తాంతము ........ 529
6. అలక్ష్మి కథనము ........ 539
7. ద్వాదశాక్షర మంత్ర మాహాత్మ్యము ........ 545
8. అష్టాక్షర మంత్ర వృత్తాంతము ........ 548
9. పాశుపత సంస్కారము ........ 550
10. ఉమాపతీ మాహాత్మ్యము ........ 554
11. శివ విభూతుల వర్ణనము ........ 557
12. శివుని అష్టమూర్తులు ........ 560
13. శివుని అష్టమూర్తుల మాహాత్మ్యము ........ 562
14. పంచబ్రహ్మ కథనము ........ 565
15. శివ మాహాత్మ్యము ........ 567
16. శివుని వివిధ రూపములు ........ 569
17. శివ మాహాత్మ్యము ........ 571
18. పవిత్ర పాశుపత వ్రతము ........ 573
19. శివపూజా విధి ........ 578
20. శివ పూజా సాధనములు ........ 581
21. దీక్షావిధి ........ 585
22. తత్త్వ సమర్పణ విధి ........ 591
23. శివ పూజావిధి ........ 598
24. శివ పూజా విధి ........ 600

25. శివసంబంధ పవిత్ర అగ్నిహోత్రము ................................ 607
26. అఘోర పూజా విధి ................................ 616
27. అభిషేక విధి ................................ 619
28. తులాపురుష దానవిధి ................................ 635
29. హిరణ్య గర్భ దానవిధి ................................ 642
30. తిలపర్వత దానవిధి ................................ 643
31. సూక్ష్మపర్వత దానవిధి ................................ 645
32. సువర్ణమేదినీ దాన విధానము ................................ 645
33. కల్ప పాదపదాన విధి ................................ 646
34. గణేశేశ దాన విధి ................................ 647
35. సువర్ణధేను దానవిధి ................................ 648
36. లక్ష్మీదాన విధి ................................ 649
37. తిలధేను దానవిధి ................................ 649
38. సహస్రధేను దానవిధి ................................ 651
39. స్వర్ణ అశ్వ దానవిధి ................................ 651
40. కన్యాదాన విధి ................................ 652
41. స్వర్ణ వృషభ దాన విధానము ................................ 653
42. గజదానవిధి ................................ 654
43. అష్టలోకపాలుర దానవిధి ................................ 654
44. విష్ణు దానవిధి ................................ 655
45. జీవత్ర్శార్ధ సంస్కార విధి ................................ 656
46. లింగ ప్రతిష్ఠ ................................ 663
47. లింగ సంస్థాపనము ................................ 664
48. గాయత్రి యొక్క విభిన్న విధములు ................................ 668
49. అఘోరేశ ప్రతిష్ఠ ................................ 672
50. అఘోరమంత్ర విశిష్టత ................................ 673
51. వజ్రవాహనిక విద్య (వజ్రేశ్వరి విద్య) ................................ 677
52. వజ్రవాహనికా విద్యా వినియోగము ................................ 679
53. మృత్యుంజయ అనుష్ఠాన విధి ................................ 680
54. త్రిఅంబక మంత్ర పూజ ................................ 681
55. శివధ్యాన విధి ................................ 684



# శ్రీ లింగ మహా పురాణం విశేషాలు

**భా**రతీయ ధార్మిక సాహిత్యంలో మహాపురాణాలు విశిష్ఠస్థానాన్ని ఆక్రమిస్తున్నాయి అనటంలో ఎలాంటి సందేహము అక్కర లేదు. పురాణాలు అష్టాదశ అని నిర్ధారించినా, అంతకంటే ఎక్కువసంఖ్యలోనే లభ్యం అవుతున్నాయి. ఈ పద్దెనిమిదే కాక ఇంకా ఉపపురాణాలు, ఔప పురాణాలు, ఉపౌప పురాణాలు ఉన్నాయి. ఇవి అన్నీ సాకల్యంగా పరిశీలిస్తే, భారతీయ సంస్కృతి విశ్వరూపం దర్శనం అవుతుంది.

**యత్రాగ్ని లింగమధ్యస్థః ప్రాహదేవో మహేశ్వరః**
**ధర్మార్థ కామమోక్షార్థ మాగ్నేయమధికృత్యచ**
**కల్పాంతే లింగమిత్యుక్తం, పురాణం బ్రహ్మణాస్వయమ్**
**తదేకాదశ సాహస్రం పరమాహాత్మ్య సూచకమ్. (మత్స్య పురాణం 53-36,37)**

మహేశ్వరుడగు పరమశివుడు ఆగ్నేయకల్పమునందు అగ్నిలింగమునందుండి, ధర్మార్థ కామమోక్షములను చతుర్విధ పురుషార్థ ప్రాప్తికై తెల్పిన సాధన రూపమే లింగ పురాణము అనబడినది.

ఇదే విషయం నారదపురాణంలో మరికొంత విపులంగా

**శృణువత్స ప్రక్ష్యామి పురాణం లింగసంజ్ఞోతమ్**
**పఠతాం శృణ్వతాంచైవ భక్తిముక్తి ప్రదాయకమ్**
**యచ్చలింగాభిధే తిష్ఠన్ వహ్నిలింగే హరో ఒభ్యధాత్**
**మహ్యం ధర్మాది సిద్ధ్యర్థ మగ్నికల్ప కథాశ్రయమ్**
**తదేవ వ్యాసదేవేన భాగద్వయ సమాచితమ్**

**పురాణం లింగముదితం వహ్న్యాఖ్యాన విచిత్రతమ్**
**తదేకాశ సాహస్రం హరమాహాత్మ్య సూచకమ్**
**పర సర్వ పురాణానాం సారభూతం జగత్రయే**
**పురాణోపక్రమే ప్రశ్నః సృష్టి సంక్షేపతః పురాః(నారద పురాణం 102 వ అధ్యాయం)**

ఈ నారదీయ మత్స్య పురాణోక్తులనుసరించి ఇది అగ్ని కల్ప వృత్తాంతాన్ని తెల్పుతుందని, చదివేవారికి, వినేవారికి భక్తిముక్తి ప్రదాయక పురాణమని, శివుడు అగ్ని లింగ మధ్య నుంచి దీనిని వినిపించగా, అనంతరం వ్యాసభగవానుడు దీనిని పూర్వ ఉత్తర భాగాలనే రెండు భాగాలుగా చేశాడని, ఈ పురాణంలో మొత్తం పదకొండు వేల శ్లోకాలు ఉన్నాయని, పూర్వభాగంలో 108 అధ్యాయాలు, ఉత్తర భాగంలో 55 అధ్యాయాలు మొత్తం 163 అధ్యాయాలు ఉన్నాయని తెలుస్తున్నది.

**లింగపురాణం పేరు :** లింగపురాణం శైవపురాణం. శివపారమ్యతను ప్రధానంగా ప్రతిపాదించే పురాణం శివుని దేవాధిదేవునిగా, సర్వోత్కృష్టునిగా, ఆయన నిష్కళా రూపంలోను, సకళారూపం రెండింటిలోను, ఆయన చిహ్నము, లక్షణములు, ఆయన లీలలు, అవతారాలు, ఆయన మాహాత్మ్యాన్ని, ఆయన ఉద్భవము, మాహాత్మ్యాన్ని తెలిపే గాథలు లింగ ప్రాముఖ్యత, లింగరూపంలోని ప్రాధాన్యత. లింగ ప్రతిష్ఠ, పూజాఫలం. లింగారాధన విధానాలు, అర్చా పద్ధతులు, ఆరాధనలోని తాత్త్విక నియమాలు, లింగరూప అర్చావిధానంలోని ఉత్సవాలు, వాని నిర్వహణ మొదలైన విషయాలను సమగ్రంగా తెలియజేసే పురాణం కాబట్టి ఇది లింగపురాణం అని పిలువబడుతున్నది.

**లింగపురాణ కర్తృత్వం :** మత్స్య నారదపురాణాలలో చెప్పబడిన విషయాల ప్రకారం ఈ పురాణం అగ్నికల్పంలో అగ్ని లింగ మధ్య నుండి పరమశివుడు తెల్పినట్లుగాను, తరువాత వ్యాసభగవానుడు దీనిని రచించాడని తెలుస్తున్నది. కానీ భవిష్య పురాణాన్ని అనుసరించి, వివిధ పురాణాలకు వివిధ కర్తలు ఉన్నారని తెలుస్తున్నది. ఆ పురాణాన్ని అనుసరించి లింగపురాణం తండి మహర్షి చేత కూర్చబడింది. అయితే ఈ పురాణంలోని అంతర్గత సాక్ష్యం ప్రకారం భవిష్యపురాణంలో చెప్పబడిన విషయం సరికాదని తెలుస్తున్నది. ఉదాహరణకు భవిష్యపురాణంలో విష్ణు పురాణం పరాశర మహర్షి రచించాడని తెల్పుతుండగా, ఇదే విషయం లింగపురాణం కూడా (లింగ-I-64, 120,123) తెలియజేస్తున్నది. అంతేగాక ఈ విశాల భారతదేశంలోని భిన్న భిన్న ప్రాంతాలు, కాలాలు, జనులకు చెందిన విస్తృత వివరాలను ఎవరో కేవలం ఒకరికి అంటగట్టటం అంత సరియైనది కాదని కొందరి ఉద్దేశ్యం.

**ప్రస్తుత పురాణ ప్రామాణికత :** ప్రస్తుతం లభ్యం అవుతున్న లింగపురాణం అగ్నికల్పంలో పరమశివుడు అగ్ని లింగ మధ్యంలో బ్రహ్మకు ఉపదేశించినది కాదని, అది అనేక మార్పులు, చేర్పులకు గురి అయినట్టిదని పురాణ పండితులు తెల్పుతున్నారు. ఇది అనంతర కాలంలో వేదవ్యాసుని చేత పూర్వ, ఉత్తర భాగాలుగా విడదీయబడిందని వారు తెల్పుతున్నారు. అగ్నికల్పంలో ఈ పురాణంలో పదకొండువేల శ్లోకాలు ఉన్నాయని ఈ విషయమే మత్స్య నారదపురాణాల చేత ధ్రువీకరింపబడింది. అంతేగాక లింగపురాణం కూడా పదకొండు వేల శ్లోకాలు ఉన్నాయని నిర్ధారిస్తున్నది. (లింగ – II 55) కానీ ప్రస్తుతం ముద్రింపబడి ప్రచారంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర ముద్రణాలయం, ముంబాయి వారి ప్రతిలో 9,185 శ్లోకాలు మాత్రమే ఉన్నాయి. పైగా ప్రస్తుత లింగపురాణంలో అగ్నికల్ప వృత్తాంతాలు కాకుండా, ఈశాన కల్ప వృత్తాంత వివరణ (లింగ II-2-1) ఉన్నది. అందువలన ప్రస్తుత లింగపురాణం కాకుండా ఒక ప్రాచీన లింగపురాణం ఉండి ఉండేదని భావించటం సముచితం. ఆ పురాతన ప్రతిలో అగ్నికల్ప వృత్తాంతాలు ఉండి ఉంటాయని, దాని ఆధారంగానే నారదీయ పురాణంలో పేర్కొనబడిన విషయ వివరణ ఉండి ఉండేదని భావించవచ్చు. ఈ విషయం నిర్ధారించే మరియొక సాక్ష్యం కూడా ఉన్నది. ప్రస్తుత లింగపురాణంలో రెండు భాగాలున్నాయని మొదటి భాగంలో 108 అధ్యాయాలు, రెండవ భాగంలో 46 ఉన్నాయని (లింగ-II 55–36,373) తెల్పుతున్నది. కానీ వాస్తవానికి రెండవ భాగంలో 55 అధ్యాయాలున్నాయి. ఈ పురాణానికి 'శివతోషిణి' అనే పేరుతో వ్యాఖ్యానం వ్రాసిన గణేశనాథ (శకం 1760 ప్రాంతం) అనే పూనే నగరవాసి– బల్లాల, యశోదల పుత్రుడు) సత్–చత్వారింశత్ అనే సమాసాన్ని సత్–చ–నవ–చత్వారింశత్‌చ – అని కృతకంగా విగ్రహవాక్యం చెప్పి 55 సంఖ్యకు కిట్టించాడు. మొత్తం మీద ఈ పురాణం ద్వితీయభాగంలో 46 అధ్యాయాలే ఉండేవి. తరువాత కాలంలో 9 (తొమ్మిది) అధ్యాయాలు ప్రక్షిప్తం చేయబడ్డాయని భావించటం సమంజసం అని భావించవచ్చు.

**రచనాకాలము :** లింగపురాణము ద్వాపరయుగ ప్రారంభంలో కృష్ణద్వైపాయన వ్యాసుని చేత సంగృహీతం చేయబడింది. ఇది ఈశానకల్ప వృత్తాంతాలతో బ్రహ్మచేత రచింపబడింది. తరువాత కాలాలలో వచ్చిన పాఠకుల కోసం సంగ్రహించి కూర్చటం సహజ విషయమే. అయితే ఈ సంగ్రహీకరణంలో అప్పటి వరకు వచ్చిన విషయాలతో క్రొత్త విషయాలను చేర్చటం జరగటం సహజపరిణామమే. ఇలా క్రొత్త విషయాలను చేర్చుతూ పోవటం, ఒక్క లింగపురాణమే కాదు దాదాపు అన్ని పురాణ సంహితలకు

జరిగినట్టిదే. అందువలన, ఈ చేర్చే ప్రక్రియ క్రీ.శ. 5వ శతాబ్దం వరకు కొనసాగింది. అంతటితో పురాణ సంహితలకు దాదాపుగా ప్రస్తుత రూపం స్థిరపడింది. ఇందుకు లింగపురాణంలో కూడా ఆధారాలు లభ్యం అవుతున్నాయి.

ఉదాహరణకు ఈ పురాణం ప్రథమ భాగంలో చంద్రవంశ రాజవంశంలోని ప్రమతి అనే రాజు వృత్తాంతాన్ని తీసుకుంటే, ప్రమతి ఎందరో రాజులు, రాజ్యాలపై విస్తృతంగా మ్లేచ్ఛులపై దూడ యాత్రలు చేసినవాడు. ఈ దండయాత్రల వివరాలను తెలిపే ఇరవై మూడు శ్లోకాలలో, మనకు చంద్రగుప్త విక్రమాదిత్యుని చారిత్రాత్మక సంఘటన, యదార్థ వృత్తాంతం కనిపిస్తుంది. ఇదే వృత్తాంతం మనకు మత్స్య పురాణంలో కనిపిస్తుంది. ఆ పురాణంలో వివరింపబడిన వృత్తాంతాన్ని పరిశీలిస్తే అది ఎవరో ఆ వృత్తాంతాన్ని ప్రత్యక్ష సాక్షిగా చూచి తెలియజేసినట్లు భావించవచ్చు. ఇంతేగాక ఈ లింగపురాణం -II 3–36లో మ్లేచ్ఛులు విష్ణు విగ్రహాన్ని అపహరించి తీసుకొని పోయినట్లు తెలుస్తున్నది. చరిత్ర నుంచి మనం మ్లేచ్ఛులు, హూణుల వంటివారు, క్రూర, అనాగరిక జాతుల వారని, వారి అతి క్రూరత్వాల వలన విస్తృతంగా ప్రజాజీవనం, నాగరికత ఛిన్నాభిన్నమై పోయిందని, దేశంలోని ప్రజల సామాజిక జీవనం అరాచకంపాలై భయభీతావహం సృష్టించిదని తెలుస్తున్నది. వారి చర్యలు ఋగ్వేదంలో ప్రస్తావించిన 'పాణి' అనే పశువులను అపహరించినవంటివేనని, ఈ మ్లేచ్ఛులు కూడా దేవతావిగ్రహాలను భగ్నం చేసేవారని తెలుస్తుంది. ఈ పురాణం మనకు తూర్పున ఉన్న బర్మా దేశీయుల (కిరాతులు)ను కూడా పేర్కొంటున్నది. మనకు పశ్చిమంగా మ్లేచ్ఛులు తూర్పున కిరాతుల గురించి ఈ పురాణంలో ప్రస్తావనలు కనిపిస్తాయి. మ్లేచ్ఛులను అణచివేసినవానిగా ప్రమతి మహారాజును చంద్రగుప్త విక్రమాదిత్యునిగా ఈ పురాణం ద్వారా భావించవచ్చును. చంద్రగుప్త విక్రమాదిత్యునికి తన ఇరువది సంవత్సరాల రాజ్యకాలంలో లిచ్ఛవీ వంశం అనే క్షాత్రియ – బ్రాహ్మణ వంశంవారు, ఆయన దండయాత్రలలో అన్ని విధాలుగా సహాయం చేసి మ్లేచ్ఛులను అణచి వేయటానికి సహాయపడ్డారు. చంద్రగుప్త విక్రమాదిత్యుని కాలం క్రీ.శ. 380–412. అందువలన ఆ కాలమే ఈ పురాణంలోని అధికభాగం ప్రస్తుత రూపాన్ని సంతరించుకొన్న కాలంగా నిర్ణయించవచ్చు.

పూర్వార్థ ఉత్తరార్థాలుగా విభజింపబడిన ఈ పురాణం శివపూజ ప్రధాన విషయంగా కలిగినట్టిది. నిబంధకారులలో లింగపురాణం పర్యాప్త ప్రచారం గల పురాణం. ఇందలి 92వ అధ్యాయంలో కాశీ, దానికి సంబంధించిన నానా తీర్థ ప్రదేశాల విస్తృత వివరణ, కాశీ నగర భౌగోళిక వర్ణన తెలియజేయబడింది. ఈ అధ్యాయంలో కాశీ నగరంలోవివిధ

ఉద్యానవనాల సుందర వర్ణన అనేక రకాల ఛందాలలో చక్కగా చేయబడింది. వారణాశి నగరం ఆ కాలంలో పాశుపతుల కేంద్రంగా తెలుపబడింది. ఈ సందర్భంలో అవిముక్త క్షేత్రప్రాధాన్యం తెలుపుతూ, ఆ శబ్దానికి వ్యుత్పత్తి రెండు విధాలుగా తెలియజేయబడింది. నిబంధగ్రంథమైన 'కల్పతరువు' గ్రంథకారుడు తన గ్రంథం తీర్థఖండం అధ్యాయంలో అధికంగా శ్లోకాలను ఈ గ్రంథం నుండి స్వీకరించాడు. అలాగే అపరార్కుడనే నిబంధ గ్రంథకర్త ఈ పురాణం నుంచి ఆరు శ్లోకాలను స్వీకరించాడు. ఇవి శివపూజా సమయాలు, స్నాన విషయానికి సంబంధించినట్టివి. దానసాగరం అనే నిబంధ గ్రంథకర్త ఆరువేల శ్లోకాలు గల ఒక లింగపురాణాన్ని పేర్కొన్నాడు. కానీ బల్లాల సేనుడనే నిబంధకర్తకు దీని విషయం తెలిసినట్లు లేదు. బహుశః ఆ కాలంలో 11వేల శ్లోకాలు గల లింగ పురాణం ఒకటి, ఆరువేల శ్లోకాలు గలది మరియొకటి ఉండేవేమో.

ఈ పురాణం శైవసంబంధ వ్రతాలు, అనుష్ఠానాలను తెలియజేయటంలో చాలా ఉపయోగకరమైనది. దీని ఉత్తరార్థంలో అనేక అధ్యాయాలు గద్యంలో ఉన్నాయి. అందువలన తాంత్రిక ప్రభావం ఈ పురాణం మీద బాగా ఉన్నట్లు భావించవచ్చు. శైవదర్శన సంబంధ అనేక విషయాలు కూడా ఈ పురాణంలో అక్కడ కూడా కన్పిస్తాయి. రెండవ భాగం 13వ అధ్యాయంలో శివుని అష్టమూర్తుల వైదిక నామాల వివరణ ఉన్నది. వాని ప్రకారం పృథ్వ్యాత్మక శివుని పేరు శర్వుడని, జలమూర్తి శివుని పేరు భవుడని, అగ్నిమూర్తి పశుపతి అని, వాయుమూర్తి ఈశానుడని, ఆకాశమూర్తి భీముడని, సూర్యమూర్తి రుద్రుడని, సోమమూర్తి మహాదేవుడని, యజమానమూర్తి ఉగ్రుడని తెల్పుతూ, ఇంకా ఆ మూర్తుల పత్ని, పుత్రుల పేర్లు కూడా ఇవ్వబడ్డాయి. పూర్వభాగం 96వ అధ్యాయంలో శరభరూపధారుడైన శివునికి నరసింహునికి జరిగిన సంవాదం వర్ణింపబడింది. శివపురాణంలోని తృతీయ సంహిత (12వ అధ్యాయం)లో గల శివసహస్ర నామాన్ని, ఈ పురాణంలోని 98వ అధ్యాయంలో గల విష్ణుకృత శివసహస్ర నామాన్ని పోల్చి చూడగా, ఇందులో పేర్కొన్న శివనామాలు ప్రభావం కలవే అయినా, వైదిక నామాల సంగ్రహణం ఈ నామాలలో ఏ మాత్రం కన్పించదు. పాశుపత వ్రతస్వరూపం స్వభావాలు, మహాత్మ్యం ఈ పురాణంలో విస్తృతంగా వివరించబడింది. దీనిలో పాశుపత వ్రత మాహాత్మ్య స్థాపన జరిగిందని చెప్పవచ్చు. అందువలన లింగపురాణం విస్తారంగా పాశుపత శైవసంప్రదాయాలలో జరిగిందని చెప్పవచ్చు. ఈ పాశుపత సంప్రదాయము క్రీ.శ. రెండు మూడు శతాబ్దుల కాలంలో ప్రారంభం అయింది. కానీ అది విశేషంగా సప్తమ, అష్టమ శతాబ్దుల కాలంలో విశేషవ్యాప్తిలోనికి వచ్చింది. అందువలన లింగపురాణ ఆవిర్భావం ఈ కాలంలో జరిగి ఉండొచ్చని కొందరు భావిస్తున్నారు. ఈ విషయాన్ని

నిరూపించటానికి అనేక ప్రమాణాలు చూపటం జరుగుతున్నది. ఈ పురాణంలో నక్షత్రాలను గురించి తెల్పుతూ, అశ్వని నక్షత్రం నుంచి రాశులలో మేషాది రాశుల నుంచి గణన చేయబడింది. అదే విధంగా సూర్యాదిగ్రహాలు కూడా పేర్కొనబడ్డాయి. విష్ణ్వవతారాలలో బుద్ధావతారం, కల్క్యవతారాలు చేర్చబడ్డాయి. అందువలన ఈ పురాణ రచనాకాలం సప్తమ శతాబ్దికి ముందు అయ్యే వీలులేదని భావింపబడుతున్నది. అంతేగాక క్రీ.శ. 1030లో భారతదేశంపై దండెత్తి వచ్చిన గజనీ మహమ్మద్ ఆశ్రితుడు ఆల్బెరూని మన దేశంలో ఆ కాలంలో వ్యాప్తిలో ఉన్న పురాణాల పేర్లతో రెండు పట్టికలు పేర్కొన్నాడు. అయితే ఏ పట్టికలోను లింగపురాణం పేర్కొనబడలేదు. అయితే ఆ కాలంనాటి వాడే అయిన లక్ష్మీధరభట్టు అనే నిబంధగ్రంథకారుడు తన కల్పతరువు అనే గ్రంథంలో లింగపురాణం నుంచి కొన్ని శ్లోకాలను ఉద్ధరించాడు. ఈ పురాణంలోని తొమ్మిదవ అధ్యాయంలో యోగాంతరాయములను సమగ్రంగా వివరిస్తూ, వ్యాస భాష్యం నుంచి అక్షరశః పొల్లు పోకుండా పేర్కొనటం జరిగింది. ఈ వ్యాసభాష్యం రచనాకాలం క్రీ.శ. ఆరవ శతాబ్ది నుంచి వెనుకకు పోదు. పురాణ సంగ్రహణ బుద్ధిచేత ఈ విషయాల సంకలనం వ్యాసభాష్యం నుంచి తీసుకొనబడింది. వ్యాధి, సంశయం, ప్రమాదము, సోమరితనము మొదలైన లింగపురాణంలో పేర్కొనబడిన విషయాలు అన్ని విధాలుగా వ్యాసభాష్యం నుంచి తీసుకొనబడ్డాయనేది నిశ్చితం. కాబట్టి ఈ పురాణానికి యోగభాష్యంతో బాగా పరిచయం ఉన్నదని, అందువలన లింగపురాణ రచనాకాలం క్రీ.శ. ఎనిమిది, తొమ్మిది శతాబ్దులని పరిగణించటం సరియైనది.

శివలింగచరిత్రం గురించి వివరించటం జరిగింది. (లింగస్య చరిత్రోక్తత్వాత్ పురాణం లింగముచ్యతే) కాబట్టి దీని పేరు లింగపురాణం అయిందని శివపురాణం పేర్కొంటున్నది. వివిధ పురాణాలలో లింగోద్భవాన్ని గురించి తెల్పిన విషయాలన్నీ ఇందులో ఉన్నాయి. ఈశానుకల్పవృత్తాంత ప్రసంగం బ్రహ్మచేత చెప్పబడిందని, ఈ పురాణంలో ఉన్నదని, స్వయంగా లింగపురాణమే తెల్పుతున్నది. కానీ మత్స్య, నారద పురాణాలను అనుసరించి అగ్నికల్పంలోని కథావృత్తాంతం లింగపురాణంలో చోటు చేసుకోవాలి. ఈశానుకల్పవృత్తాంతాలు అగ్నిపురాణంలో ఉన్నాయి. ఈ పురాణంలో శివకేశవుల వృత్తాంతాలు వర్ణింపబడినా, ఎక్కడా అన్యదేవతా నింద కన్పించదు.

లింగపురాణంలో శివలింగ పూజావర్ణన హృదయంగమంగా చెప్పబడింది. శివుని ద్వారా సృష్టి ఆవిర్భావం చెందిందని, శివుని 28 అవతారాల వర్ణన, శివసంబంధమైన అనేక వ్రతాలు తీర్థాలకు సంబంధించిన విశేషాలు ఇందులో ఉన్నాయి. ఈ పురాణంలో

శైవదర్శనాలకు అనుకూలమైన పశు, పాశ అలాగే పశుపతి శబ్దాల వివేచనాత్మక వ్యాఖ్య కనిపిస్తుంది. లింగోపాసన యొక్క ఆవిర్భావం చాలా చక్కగా విశదీకరింపబడింది. శివతత్త్వ మీమాంస అధ్యేతలకు చాలా ఉపయోగకరమైంది ఈ పురాణం.

స్కాందపురాణంలోని రేవాఖండం, భాగవతం, మత్స్య నారద, బ్రహ్మవైవర్త పురాణాలు లింగపురాణానికి మహా పురాణాలలో 11వ స్థానాన్ని కల్పించాయి. హలాయుధుడు తన ఒక గ్రంథంలో బ్రహ్మ లింగపురాణం అనే గ్రంథం నుంచి ఒక వచనాన్ని ఉద్ధరించాడు. కానీ ఆ పేరుతో గల పురాణం ఏదీ లభ్యం కాలేదు. ఇదికాక వశిష్ఠ లింగ పురాణం ఒకటి లభ్యం అయింది. లింగపురాణంలో శివుని లింగరూపంలో ఆరాధించే విధానాలు వివరించబడ్డాయి. ఇందులో శైవదర్శనానికి, ముఖ్యంగా పాశుపత సిద్ధాంతానికి సంబంధించిన అనేక విషయాలు ప్రతిపాదించబడ్డాయి.

బౌద్ధధర్మం ప్రాబల్యం తగ్గి, బ్రాహ్మణ ధర్మం అభివృద్ధి పొందుతున్న సమయంలో ఈ పురాణం కొంత సంస్కరింపబడినట్లు భావించటానికి అవకాశం ఉన్నది. ఆ సమయంలో అగ్ని పురాణంలో చెప్పబడినట్లు ఈశానుకల్ప వృత్తాంతం ఇందులో చేరి ఉంటుందని భావించవచ్చును. లింగపురాణంలో అగ్ని కల్పవృత్తాంతం అని స్పష్టంగా లేకపోయినప్పటికి, ఇందులో ప్రతిపాదించిన విషయాలతో పాటు అగ్నిమయ లింగ వివరణ కూడా ఉన్నందున ఆ విధంగా భావించటం జరుగుతున్నది. సంప్రదాయజ్ఞుల చేతివాటంతో ఇందులో చేరిన కొన్ని ప్రక్షిప్తాలను తీసివేసినట్లైతే, లింగపురాణ ప్రాచీన రూపం కంటికి కట్టగలదు.

ఈ పురాణంలోని వివిధ వృత్తాంతాలను విడివిడిగా మార్చి అరుణాచల మాహాత్మ్యం, పంచాక్షర మాహాత్మ్యం రుద్రాక్ష మాహాత్మ్యం, శివసహస్రనామస్తోత్రం వంటివి విడిపుస్తకాలుగా కూర్చటం జరిగింది. దానసాగరం అనే నిబంధ గ్రంథాన్ని అనుసరించి, ఆరువేల శ్లోకాలు గల ఇంకొక లింగపురాణం ఉన్నట్లు తెలుస్తున్నది. బహుశః ఇదే వశిష్ట లింగపురాణం కావచ్చునేమో.

ఆధునిక పురాణ పండితులు మహాపురాణాలను కొన్ని వర్గాలుగా విభజించారు. ఆ వర్గీకరణ ప్రకారం

I
1. **శైవ విషయపురాణాలు :** శివ, భవిష్య, మార్కండేయ, లింగ, వరాహ, స్కంద, మత్స్య, కూర్మ, వామన, బ్రహ్మాండములు
2. **వైష్ణవ విషయక పురాణాలు :** విష్ణు, భాగవత, నాదర, గరుడ పురాణాలు
3. **బ్రహ్మ విషయక పురాణాలు :** బ్రహ్మ, పద్మ
4. **సవిత్రు (సూర్య) విషయక పురాణాలు :** బ్రహ్మవైవర్త పురాణం
5. **ఆగ్నేయ (అగ్ని) విషయక పురాణాలు :** అగ్ని పురాణం

ఈ వర్గీకరణ శివరహస్య ఖండం సంభవకాండలో తెల్పబడింది.

ఇంకొక వర్గీకరణ ప్రకారం

II 1. **విజ్ఞానకోశీయ పురాణాలు :** అగ్ని, గరుడ, నారద

2. **తీర్థసంబంధపురాణాలు :** పద్మ, స్కంద, భవిష్య పురాణాలు

3. **సంప్రదాయ విషయక పురాణాలు :** లింగ, వామన, మార్కండేయ పురాణాలు

4. **ఐతిహాసిక విషయపురాణాలు :** వాయు, బ్రహ్మాండ పురాణాలు.

## లింగ పురాణము - వివరణ

అగ్ని లింగంలో ఉన్న శివుడుపదేశించిన పురాణమే లింగపురాణం. **"లైంగం తు గుల్ఫకం దక్షమ్"** శ్రీ మహావిష్ణువు తాలూకు కుడి చీలమండగ వర్ణితమైనదీ పురాణం. **"తదేకాశసాహస్రం హరమాహాత్మ్య సూచకం"** అనే వచనాన్ని బట్టి ఇందులో 11వేల శ్లోకాలున్నాయి. పూర్వార్థంలో 108, ఉత్తరార్థంలో 55 కలిపి 163 అధ్యాయాలున్నాయి. 28 విధాలైన శివావతారాలకు సంబంధించిన కథలీ పురాణంలో అగుపిస్తాయి. శివతత్త్వ పరిశోధకులకీ పురాణం చాలా ఉపయోగపడుతుంది.

యమ-నియమాదులనే అష్టాంగయోగాలతో శివారాధన విధానం, విష్ణువు చేసిన శివస్తోత్రం, మహావిష్ణువు యొక్క నాభికమలం నుండి బ్రహ్మదేవుని పుట్టుక, లింగార్చన విధానం. మానస శివపూజ, బ్రహ్మదేవుడు రచించిన శివారాధన రీతి, యుగధర్మాలు, సప్త సముద్రాలు, సప్తద్వీపాల వర్ణన, అష్టదిక్పాలకుల నగరాలు - వాటి వర్ణన, చంద్రుని రథ వర్ణన గ్రహమండల పరిమాణం, సూర్యదేవమాహాత్మ్యం, సూర్య-చంద్ర వంశపు రాజుల వర్ణన, యయాతి చరితం, సంక్షిప్తంగా శ్రీకృష్ణచరిత్ర, త్రిపురాసుర సంహారం, శివభక్తి మాహాత్మ్యం, అహింసా ప్రశంస, శివదర్శన ఫలం, కైలాసవర్ణన, నర-నారీమణులకు శుభప్రదమైన ఉమామహేశ్వర వ్రతం, సదాచార నిరూపణం, వారణాశి క్షేత్రమాహాత్మ్యం, నరసింహావతార వర్ణన, పార్వతీ కల్యాణం, వినాయక జన్మ వృత్తాంతం, శివదీక్షా విధానం, షోడశ మహదాన వర్ణన - మొదలైన విషయాలు లింగపురాణంలో దర్శనమిస్తాయి.

కోరికలకు హద్దులుండవనీ, అనుభవించిన కొద్దీ పెరుగుతూనే ఉంటాయనీ, కాయేన, వాచా, మనసా వీటికి బహుదూరంగా ఉండాలనీ వక్కాణిస్తున్నదీ పురాణం -

భోగేన తృప్తి ర్నైవాస్తి విషయాణాం విచారతః ।
తస్మాద్విరాగః కర్తవ్యః మనసా కర్మణా గిరా ॥
న జాతు కామః కామానాముపభోగేన శామ్యతి ।
హవిషా కృష్ణ వర్త్మేవ భూయ ఏవాభివర్ధతే ॥

ఉత్తరార్థంలోని 13వ అధ్యాయంలో శివుని అష్టవిధమూర్తుల వర్ణన ఇలా ఉంది. (1) పృథివీరూపుడు - శర్వుడు (2) జలరూపుడు - భవుడు (3) అగ్నిరూపుడు - పశుపతి (4) వాయుమూర్తి–ఈశానుడు (5) ఆకాశమూర్తి–భీముడు (6) సూర్యమూర్తి–రుద్రుడు (7) సోమమూర్తి - మహాదేవుడు (8) యజమానమూర్తి - ఉగ్రుడు.

**శివభక్తి మహిమను చాటిచెప్పే ఒక కథ ఇలా ఉన్నదీ పురాణంలో :**

పూర్వమొక కొండగుహలో శ్వేతుడనే ముని ఉండేవాడు. శివారాధనమే తన జీవిత లక్ష్యంగా పెట్టుకొన్న భక్తాగ్రేసరుడు నమక–చమకాది మంత్రాలతోను, స్తోత్రాలతోనూ సర్వదా శివుణ్ణి కొలుస్తుండేవాడు. ఇలా ఉండగ, ఆయువు నిండిన ఇతన్ని తీసికెళ్లడానికొకనాడు యమధర్మరాజు వచ్చాడు. ఆ సమయంలో శివపూజలో ఉన్నాడు శ్వేతముని. "నీ ఆయువు తీరింది. శివపూజ వల్ల నీకు ఒరిగేదేమీ లేదు. బ్రహ్మ - విష్ణు - మహేశ్వరులెవ్వరూ నిన్ను రక్షింపలేరు. ఆలస్యం చేయక నాతో రా" అన్నాడు యముడు. "శంకరా ! మహాదేవా! హరహరా! ఈ మృత్యుపాశం నుండి నన్ను తప్పించు" అని బిగ్గఱగా అరిచాడు ముని. అంతేగాక "సర్వదేవతలకు మూలమైన శివుడు నాకండగా ఉన్నాడు. నీవు నన్నేమీ చేయలేవు. వెంటనే నీ దారిన వెళ్ళు" అన్నాడు.

ఈ మాటలు విన్న యముడు పట్టరాని కోపంతో తన పాశంతో ఆ మునీశ్వరుణ్ణి బంధించాడు. "ఏడీ నీ శివుడు? ఏమైంది నీ శివపూజ? శివుడీ లింగంలో ఉన్నాడా? మరి బయటికి రాడేమి?" అని పరిహసించాడు. అంతే, పార్వతి నంది మొదలైన తన సకల గణాలతో ప్రత్యక్షమయ్యాడు, భక్తాభీష్టప్రదాత మహాదేవుడు. భయకంపితుడయ్యాడు యమధర్మరాజు. చేయగలిగిందేమీలేక మునిని శరణుకోరాడు. శివుణ్ణి స్తోత్రం చేశాడు. శాంతించాడు శివుడు. మునికి మృత్యువు తప్పింది. అతని కోరికల్ని పూర్తి చేశాడు గిరిజాపతి. విమల భక్తిదాయకమైనదీ చిన్న కథ.

**కాశీక్షేత్ర మాహాత్మ్య వర్ణన సమయంలో :**

యథామోక్షమవాప్నోతి అన్యత్ర చ తథాక్వచిత్ ।
కామం హ్యత్ర మృతో దేవి జంతుర్మోక్షాయ కల్పతే ॥

**కామం భుంజన్ స్వపన్ క్రీడన్ కుర్వన్నపి వివిధాః క్రియాః ।**
**అవిముక్తే త్యజేత్ ప్రాణాన్ జంతుర్మోక్షాయ కల్పతే ॥**

ఇతర క్షేత్రాల్లో ఎక్కడా లభ్యం కాని వారికి సైతం కాశీక్షేత్రంలో మోక్షం లభిస్తుంది. ఈ క్షేత్రంలో మరణించిన ప్రతి జీవి మోక్షానికర్హుడే. భోజనసమయంలో, నిద్రలో, ఆటలో ఏ అవస్థలో మరణించినా మోక్షమిస్తుందీ క్షేత్రమని భావం.

అష్టదిక్పాలకుల్లో ఇంద్రుని నగరం అమరావతి. ఈ విషయం సాధారణంగా అందరికీ తెలిసిందే మరి, ఇతర దిక్పాలకుల నగరాలేవి? అని ప్రశ్న కలుగుతుంది. తేజస్విని, వైవస్వతి, కృష్ణవర్ణ, శుద్ధవతి, గంధవతి, అలక, యశోవతి అని ఈ నగరాల పేర్లు. లింగపురాణంలో వీటి వివరణ ఉన్నది.

## శివపూజా మాహాత్మ్యాన్ని తెలియజేసే మరో కథ :

వశిష్ఠమహర్షికి శక్తి మొదలైన నూరుగురు కొడుకులుండిరి. ఒక శాపకారణంగా రుధిరుడనే రాక్షసుడు వీరినందరినీ భక్షించాడు. ఈ దుర్వార్తను విన్న అరుంధతీ – వశిష్టులు పుత్రశోకం భరింపలేకపోయారు. నూరుగురు కొడుకులు ఒకేసారి మృత్యువు పాలవడంతో వంశం మొత్తం నాశనమైందని ఎంతో బాధకు లోనయ్యారాదంపతులు. ఆత్మహత్యకు సిద్ధపడి కొండమీద నుంచి దూకారు. కాని, భూదేవి వారిని తన ఒడిలోకి తీసికొంది. ఆత్మహత్యా ప్రయత్నం నుంచి విరమింపజేసింది. అదే సమయంలో వశిష్ఠుని పెద్దకోడలు అదృశ్యంతి అక్కడికి వచ్చింది. "మహాశయా! నా గర్భంలో పెరుగుతున్న నీ మనవడికోసమైనా మీరు బ్రతకాలి. నాకు ధైర్యం చెప్పాల్సిన మీరే ఇలా చేయడం యుక్తం కాదు" అని ప్రార్థించింది. అరుంధతి ఆమెను లేవనెత్తింది. ఓదార్చింది.

అప్పుడు మహావిష్ణువు ఆకాశం నుండి – "మహర్షీ! శక్తి కుమారుడగు నీ మనవడు నాతో సమానుడు కాగలడు. శివపూజా పరాయణుడవుతాడు. శివుని ప్రభావంతో నీ వంశం ఉద్ధరింపబడుతుంది." అని పలికి అదృశ్యమయ్యాడు.

భర్తలేని బ్రతుకు నిరర్థకము. జీవితంపై ఎంతో విరక్తురాలైంది అదృశ్యంతి. అయితే అత్త–మామల కోసం, పుట్టబోయే కొడుకు కోసం బ్రతకాలనే నిర్ణయించుకొంది. ఒక శుభముహూర్తంలో పుత్రోదయమయింది. ఆ పుత్రుడే పరాశరుడు. తనకు కొడుకు పుట్టాడన్న శుభవార్త తెలిసి పరలోకంలో ఉన్న శక్తిమహర్షి ఎంతో సంబరపడ్డాడు. ఈ వార్తను తన సోదరులందరికీ తెలియజేసి వారితో సంతోషం పంచుకొన్నాడు. వశిష్ఠాశ్రమంలోని మునుల ఆనందానికవధుల్లేవు. తన కొడుకును చూసికొని ఆనందించిందా తల్లి. అదే సమయంలో భర్తను తలచుకొని బాధను దిగమింగుకొంది.

తన చిరంజీవిని జాగ్రత్తగా పెంచుతోంది అదృశ్యంతి. పెద్దవాడవుతున్నాడు కొడుకు. పసుపు – కుంకుమలు, మాంగల్యం లేని తల్లిని చూస్తున్నాడు. ఒకరోజు తన తండ్రి గుఱించి అడిగాడా తల్లిని. సమాధానం చెప్పలేదామె. మళ్ళీ మళ్ళీ అడిగాడు. తప్పలేదిక. రాక్షసునికాహారమైన విషయం చెప్పింది. కోపంతో ఎర్రబడ్డాడు పరాశరుడు. సృష్టిలో రాక్షసులే లేకుండ చేయగలనని భయంకరంగా ప్రతిజ్ఞ చేశాడు. క్షణాల్లో ఒక మట్టిలింగాన్ని తయారుచేశాడు. శివసూక్తంతో, నిష్ఠతో లింగార్చన చేశాడు. శివుడు సపరివారంగా ప్రత్యక్షమయ్యాడు. ఏం కావాలో కోరుకోమన్నాడు. తన తండ్రి, పినతండ్రులను చూడదలచినట్లు కోరాడు పరాశరుడు. శివానుగ్రహంతో పరలోకంలో ఉన్నవారిని చూడగలిగాడు. అదేవిధంగా శక్తి కూడ తన తల్లిదండ్రులను, భార్యను చూశాడు. ఇదంతా శివపూజాఫలం. సకల లోకానుగ్రహకారకుడైన చంద్రశేఖరుణ్ణి సదా పూజింపకోరాడు. శక్తి తన కొడుకుతో సర్వేశ్వరుడు తన పని ముగించుకొని వెళ్ళిపోయాడు. తన మంత్రప్రభావంతో సకల రాక్షస సంహారం చేయబోయిన పరాశరుణ్ణి ఆపగలిగాడు తాత వశిష్ఠుడు. క్రోధం తగదనీ, శాపప్రభావంతో నీ తండ్రులు మరణించారనీ, వారించాడాయన, రాక్షసులు నిమిత్తమాత్రమేనని శాంతింపజేశాడు. తాత పట్ల గౌరవంతో తన ప్రయత్నం విరమించాడు పరాశరుడు. ఇందుకు సంతోషించిన పులస్త్య బ్రహ్మ– "పరాశరా! సకల శాస్త్రజ్ఞుడవు కాగలవు నీవు. నీకు పుట్టబోయే కొడుకు పురాణకర్త కాగలడు" అని ఆశీర్వదించాడు. ఆ పరాశర పుత్రుడే వ్యాసమహర్షి. ఈ విధంగా శివపూజా మాహాత్మ్యాన్ని తెలియజేస్తున్నదీ కథ.

**యఃపఠేత్ శృణుయాద్వాపి లైంగం పాపహరం నరః ।**
**స భుక్త భోగో లోకే ఽస్మిన్నన్తే శివపురం వ్రజేత్ ॥**

ఈ పురాణం వినేవారు, చదివేవారు సకల భోగాలను అనుభవిస్తారు. వారి పాపాలన్నీ దూరమౌతాయి. చివర్లో కైలాసం చేరుకోగలరు.

శివలింగచరిత్రం గురించి వివరించటం జరిగింది. (లింగస్య చరిత్రోక్తత్వాత్ పురాణం లింగముచ్యతే) కాబట్టి దీనిపేరు లింగపురాణం అయిందని శివపురాణం పేర్కొంటున్నది. వివిధ పురాణాలలో లింగోద్భవం గురించి చెప్పిన విషయాలన్నీ ఇందులో ఉన్నాయి. ఈశానుకల్ప వృత్తాంత ప్రసంగం బ్రహ్మచేత చెప్పబడిందని, ఈ పురాణంలో ఉన్నదని స్వయంగా లింగపురాణమే తెల్పుతున్నది. కానీ మత్స్య, నారద పురాణాలను అనుసరించి అగ్నికల్పంలోని కథావృత్తాంతం లింగపురాణంలో చోటు చేసుకోవాలి. ఈశానుకల్ప వృత్తాంతాలు అగ్నిపురాణంలో ఉన్నాయి. ఇందులో శివకేశవుల వృత్తాంతాలు వర్ణింపబడినా, ఎక్కడా అన్యదేవతా నింద కనిపించదు.

లింగపురాణంలో శివలింగపూజా వర్ణన హృదయంగమంగా చెప్పబడింది. శివుని ద్వారా సృష్టి ఆవిర్భావం చెందిందని, శివుని 28 అవతారాల వృత్తాంతము, శివసంబంధమైన అనేక వ్రతాలు, తీర్థాలకు సంబంధించిన విశేషాలు ఇందులో ఉన్నాయి. ఇందులో శైవదర్శనాలకు అనుకూలమైన పశు, పాశ అలాగే పశుపతి శబ్దాల వివేచనాత్మక వ్యాఖ్య కనిపిస్తుంది. లింగోపాసన యొక్క ఆవిర్భావము చాలా చక్కగా విశదీకరించబడింది. శివతత్త్వమీమాంస అధ్యేతలకు చాలా ఉపయోగకరమైనది ఈ పురాణం.

స్కాందపురాణంలోని రేవాఖండం, భాగవతం, మత్స్య నారదపురాణాలు, బ్రహ్మ వైవర్త పురాణానుసారం ఇది పురాణాలలో 11వ స్థానాన్ని ఆక్రమిస్తుంది. హలాయుధుడు తన ఒక గ్రంథంలో బ్రహ్మలింగపురాణాన్ని ఒకదాని నుంచి ఒక వచనాన్ని ఉద్ధరించాడు. కానీ అలాంటి పురాణమేదీ లభించలేదు. ఇదికాకుండా వశిష్ఠ లింగపురాణం ఒకటి లభిస్తున్నది. ఈ పురాణంలో శివుడిని లింగరూపంలో ఆరాధించే విధానాలు చెప్పబడ్డాయి. ఇందులో శైవదర్శనానికి ముఖ్యంగా పాశుపత సిద్ధాంతానికి సంబంధించిన అనేక విషయాలు ప్రతిపాదించబడ్డాయి. అష్టమూర్తియైన శివునికి ఎనిమిది మూర్తులకూ ఎనిమిది వైదిక నామధేయాలు చెప్పబడ్డాయి.

బౌద్ధధర్మ ప్రాబల్యం తగ్గి, బ్రాహ్మణ ధర్మం అభివృద్ధి పొందుతున్న సమయంలో ఈ పురాణం కొంత సంస్కారం జరిగినట్లు భావించటానికి అవకాశం ఉన్నది. అప్పుడు అగ్ని పురాణంలో చెప్పినట్లు ఈశాన కల్పవృత్తాంతం ఇందులో చేరి ఉంటుందని భావించటానికి అవకాశం ఉన్నది. ఈ లింగపురాణంలో అగ్నికల్ప వృత్తాంతం అని స్పష్టంగా లేకపోయినప్పటికీ, ఇందులో ప్రతిపాదించిన విషయాలతోపాటు అగ్నిమయ లింగ వివరణ కూడా ఉన్నందువలన అలా భావించవలసి వస్తున్నది.

సంప్రదాయజ్ఞుల చేతివాటంతో ఇందులో కొన్ని ప్రక్షిప్తాలుగా చేరిన శ్లోకాలను తీసివేసినట్లైతే లింగపురాణ ప్రాచీన రూపం కంటికి కట్టకలదు. ఇందులో ఉండే వివిధ వృత్తాంతాలను విడివిడిగా మార్చి అరుణాచల మాహాత్మ్యం, పంచాక్షర మాహాత్మ్యం, రుద్రాక్ష మాహాత్మ్యం, నామసహస్రనామం వంటి విడి పుస్తకాలుగా కూర్చడం జరిగింది. అనేక బాహ్య ఆంతరంగిక ప్రమాణాలను బట్టి ఈ పురాణం అష్టమ నవమ శతాబ్దాలకు సంబంధించి ఉంటుందని విమర్శకుల అభిప్రాయం. దానసాగరం అనే ఇంకొక స్మృతి గ్రంథాన్ని బట్టి ఆరువేల శ్లోకాలు గల ఇంకొక లింగపురాణం ఉన్నట్లు తెలుస్తున్నది. ఇదే వశిష్ట లింగ పురాణమేమో.




(పద్మపురాణం - ఆదిఖండము)

# పురాణపురుషుడు

# పురాణపురుషుడు నారాయణుడు

అష్టాదశ పురాణాలు నారాయణుడైన శ్రీ మహావిష్ణువు యొక్క శరీరముగనే భావింపబడింది. నారాయణుడు పురాణపురుషుడు అని భావించటం సమర్థనీయమే కదా. అందుచేత ఆ పురాణ పురుషుని అష్టాదశ పురాణ మూలమూర్తిగా భావించటం జరిగింది. ఈ విషయం పద్మపురాణం ఆదిఖండంలో చెప్పబడింది. విష్ణువు యొక్క వివిధ అవయవాలు వివిధ పురాణాలుగా భావించబడ్డాయి. అప్పుడు మొత్తం అష్టాదశ పురాణాలు ఆయన స్వరూపమే అవుతుంది.

**సీ. పాద్మము హృదయంబు బ్రాహ్మము మూర్ధంబు**
**మజ్జగారుడము వామనము త్వచము**
**భాగవతము దొడల్ బ్రహ్మాండమస్థులు**
**మాత్స్యము మెదడు కౌర్మంబు వెన్ను**
**లైంగవారాహముల్ దక్షిణ వామ గు**
**ల్ఫంబులు నారదీయంబు నాభి**
**రోమముల్ స్కాందము వామ దక్షిణ భుజ**
**ద్వంద్వంబు శైవంబు వైష్ణవంబు**

**గీ. వామపాద మాగ్నేయంబు వామజాను**
**తలము బ్రహ్మవైవర్తంబు దక్షిణోరు**
**పర్వము భవిష్య మపసవ్య భావమొంది**
**నట్టి పదము మార్కండేయ మచ్యుతునకు.**

***(ఆంధ్రపద్మ పురాణం. ఆది ఖం. 828)***

అని పద్మపురాణం తెలుపుతున్నది. దీనిని అనుసరించి పురాణ పురుషుడైన నారాయణుని అవయవములతో వివిధ పురాణములు ఏకీభవిస్తాయి. ఈ విషయాన్ని అనుసరించి లైంగ్యము లేక లింగపురాణం పురాణ పురుషుని గుల్ఫము లేక 'కుడి' చీలమండ.

## తెలుగులో లింగ మహా పురాణాలు

లింగమహాపురాణం క్రీ.శ. ఏడవ శతాబ్దం నుంచే ప్రచారంలో ఉన్నట్లుగా ఆధారాలు లభ్యం అవుతున్నాయి. ఇది పూర్తిగా శివపారమ్యాన్ని తెలిపే పురాణం. అయినా నేటి కాలం వరకు ఈ పురాణం పూర్తిగాగానీ కొంత భాగంగా గానీ తెలుగులోనికి అనువాదం అయినట్లు కన్పించటం లేదు. శివపారమ్యాన్ని తెలిపే స్కాంద పురాణంలోని కొన్ని భాగాలు, ఇంకా ఇతర పురాణాలలోని అనేక ఆఖ్యానాలు, గాథలు, వృత్తాంతాలు తెలుగులో లెక్కకు మిక్కిలిగా సంస్కృత పురాణ భాగాలకు, అనువాదాలో, అనుసరణలో చాలా వచ్చాయి. విచిత్రం ఏమంటే ఈ పూర్తి శివపారమ్యం తెలిపే ఈ పురాణం కాదు గదా, దానిలోని చిన్న అంశం కూడా తీసుకొని రావటానికి తెలుగు కవులు, రచయితలు పూనుకోకపోవటం విచిత్రమే. అయితే ఈ సందర్భంగా ఇందుకు సంబంధించిన రెండు విషయాలను తెలుసుకోవాలి.

ఒకనాటి నిజాం రాష్ట్రం (ప్రస్తుతం తెలంగాణా రాష్ట్రంలోని) మెదకు జిల్లా బిక్కనవోలు నివాసి, దోమకొండ సంస్థాన అధిపతి అయిన కామినేని మల్లారెడ్డి సోదరుడు, కామినేని ఎల్లారెడ్డి లింగపురాణము, వాసిష్ఠమును రచించినట్లు తెలుస్తున్నది. ఈ కామినేని మల్లారెడ్డి క్రీ.శ. 1550–1580మధ్యకాలంలో జీవించి ఉన్నవాడు. అందువలన అతడి సోదరుడైన ఈ కవి ఎల్లారెడ్డి కూడా ఆ కాలంనాటివాడే అని భావించవచ్చు. అయితే ఎల్లారెడ్డి రచనలైన లింగపురాణంగానీ, వాసిష్టముగానీ లభించటం లేదు. కనీసం వానిలోని ఒకటి రెండు పద్యాలు కూడా లభించటం లేదు. అయితే పట్టమెట్ల సోమనాథ కవి రచితమైన బ్రహ్మోత్తర ఖండం ఈ ఎల్లారెడ్డికి అంకితం ఇవ్వబడింది.

ప్రసిద్ధ తెలుగు కవి, పాండురంగ మాహాత్మ్యము, ఘటికాచల మాహాత్మ్య రచయిత తెనాలి రామకృష్ణ కవి లింగపురాణాన్ని రచించాడని కొందరు భావిస్తున్నారు గానీ, అందుకు తగిన ఆధారాలులేవు. రామకృష్ణ కవి మొదట శైవుడుగా అంటే రామలింగ కవిగా ఉన్నప్పుడు శైవ కథావస్తువులు ఉద్భటారాధ్య చరిత్రం రచించాడు. రామకృష్ణ కవి 1505–1580 కాలం నాటివాడు.

వివిధ పురాణాలను గురించి విస్తృత పరిశోధన చేసి, వాని రచనా కాలాలు, కర్తృత్వాలు, ఆనాటి సామాజిక విషయాల గురించి విస్తృత అధ్యయనం చేసి ఎన్నో పురాణ విషయాలను వెలికి తెచ్చిన శ్రీరామచంద్ర హజ్రా ప్రస్తుతం లభ్యం అవుతున్న లింగ పురాణం వివిధ రచనా కాలాలు ఈ విధంగా అయి ఉండే అవకాశం ఉన్నది అని తెలియజేశారు. ఆయన వ్రాతలను అనుసరించి లింగపురాణ రచనాకాలాలు ఇలా ఉండవచ్చు.

| పూర్వభాగం – I | అధ్యాయం పేరు | రచనాకాలం |
|---|---|---|
| 1- 24 అధ్యాయాలు | లింగార్చనా విధానం | క్రీ.శ. 600 – 1000 మధ్యన అంతా మిశ్రితంగా<br>క్రీ.శ. 800–1000 మధ్య కాలం |
| 25-28 అధ్యాయాలు | లింగప్రతిష్ఠ | |
| 77-78 అధ్యాయాలు | పాశుపతవ్రతం లేక | |
| 81 అధ్యాయం | శివలింగ వ్రతం | |
| 83,84 అధ్యాయాలు | వేరు వేరు నెలలలో ఆచరించే వివిధ శైవ వ్రతాలు | |
| 85, 1-82 | పంచాక్షరీ మంత్ర జపం పురశ్చరణ | |
| 85-83-126 | దీక్ష పురశ్చరణ | |
| 88- 127 నుంచి | సాధారణ ఆచారములు | |
| 89 చివర వరకు | పాటించుట | |
| 90 | యతుల తపస్సు | |
| **ఉత్తర భాగం – II** | | |
| 23-26 అధ్యాయాలు | శివార్చన | |
| 28-44 అధ్యాయాలు | మహాదానాలు | |
| 45 అధ్యాయం | జీవత్ శ్రాద్ధ నిర్వహణ | |
| 46-49 అధ్యాయాలు | లింగ ప్రతిష్ఠ | |
| 51 - 55 అధ్యాయాలు | మార్మిక ఆరాధన విశేషాలు | |

అష్టాదశ పురాణాలను తెలుగులోనికి తీసికొని రావాలని భావించి అందుకు విశేషకృషి చేస్తూ శ్రమిస్తున్న విజయవాడ **విక్టరీ పబ్లిషర్స్** అధినేత **శ్రీ ఐ. రామకుమార్‌గారి** సంకల్పం బహు దొడ్డది. ఈ క్రమంలో ఇప్పటికి 16 పురాణాలు వెలువడ్డాయి. ఈ లింగపురాణం ఆ క్రమంలో పదహారవది. దీనిని తెలుగు చేయటంలో ఎన్నో విఘ్నాలను ఎదుర్కొన్నాము. అయినా నేటికి పూర్తి చేయగలిగాము. అందుకు అవసరమైన సంకల్పబలం కల్గించిన శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునుల దయ చాలా గొప్పది. రామకుమార్‌గారికి వారి కుటుంబానికి మల్లికార్జునుడు సకలశ్రేయాలను కల్పించి, వారి కోర్కెను సఫలం చేస్తారని నా విశ్వాసం.

అనేక విఘ్నాలు కలిగినందువలన ఈ పురాణ రచనలో తప్పులు దొర్లి ఉండవచ్చు. దయతో ఆ తప్పులను మా దృష్టికి తీసుకొని వస్తే మలి ముద్రణలో సవరించుకొనగలం.

నమస్కారాలతో.....

**విజయవాడ**

**23-10-2014.** **- ఆవంచ సత్యనారాయణ**

**End of Preview.**

**Rest of the book can be read @**

**[http://kinige.com/book/Sri+Linga+Mahapuranamu](http://kinige.com/book/Sri+Linga+Mahapuranamu)**

*** * ***